




# కరపత్రం

SINCE 2014

బుధవారం ఫిబ్రవరి 4, 2026 | సంపుటి : 2 | సంచిక : 119 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## మన సహనమే విజయానికి బాట

» విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం
» అదే ఇప్పుడు మనలను ముందకు తీసుకెళ్లింది
» అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోడీ
» ఎన్‌డిఎ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపిలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 :**
ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు.భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు.

మిగతాద్ది 2 లో

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

### రైతులతో ముఖాముఖి ముచ్చటించిన మంత్రి

» యూరియా యాప్ పై సంతృప్తి వ్యక్తం చేసిన రైతులు
» తేనెటీగల పెంపకంతో అధికాదాయము పొందుతున్న రైతులు
» ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించిన మంత్రి

**హైదరాబాద్,ఫిబ్రవరి 3 :**
రైతుల అవసరాల మేరకు ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తంలో అంశం నిర్ణయించి, , దానికి తగ్గ రైతు అనుభవాలు, పొలాల నుండి ప్రత్యక్షంగా రైతులు వాటిని చూసేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులతో ముఖాముఖి ముచ్చటించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు తమ వ్యవసాయ అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న ప్రయోజనాలను మంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రైతు శివ సమగ్ర వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయం అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఇఫ్కో కంపెనీ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ నానో యూరియా వినియోగం, దాని ప్రయోజనాలు, సరైన వాడక విధానంపై రైతులకు సమగ్రంగా వివరించారు. పీజేటీఎస్ఏయూ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ బాబు , డాక్టర్ అరుణశ్రీ యాసంగి వరిలో వచ్చే పురుగులు, తెగుళ్లు,వాటి సమర్థవంతమైన యాజమాన్యంపై రైతులకు శాస్త్రీయంగా వివరించారు.



కార్యక్రమంలో భాగంగా యూరియా యాప్ అమలుపై మంత్రి స్వయంగా రైతులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా, సులభంగా జరుగుతుండటంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా లభ్యత, సమయానికి సరఫరా వంటి అంశాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వారు తెలిపారు. తేనెటీగల పెంపకం చేస్తూ అధిక ఆదాయం సాధిస్తున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెందిన రైతు రామక్రిష్ణని, అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభాలు పొందుతున్న రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు శివని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

మిగతాద్ది 2 లో



2 లో

## ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

» మోడీ అమెరికాకు అమ్ముడు పోయారు
» ఆదానీ కేసులో మోడీకి భయం పట్టుకుంది
» అమెరికా ట్రేడ్ డీల్‌పై రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 :**
అమెరికా, భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని మోదీ అమ్ముడుపోయినట్లు పేర్కొన్నారు. ట్రంప్ వత్తిడికి మోదీ తలొగ్గినట్లు ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో మీడియాతో రాహుల్ మాట్లాడారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసు వల్ల ప్రధాని మోదీ తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు ఆరోపించారు. అదానీపై అమెరికాలో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో కూడా మోదీ ఆందోళనలో ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. మోదీజీ భయపడుతున్నారని, నాలుగు నెలలుగా వాణిజ్య ఒప్పందం స్తంభించిందని, కొన్ని కారణాల తప్ప ఏమీ మారలేదని, నిన్న సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారని గాంధీ అన్నారు. నరేంద్ర మోదీపై తీవ్రమైన వత్తిడి ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మోదీ ఇమేజ్‌కు చెందిన బెలూన్ వేల కోట్లతో తయారైందని, అది ఏ క్షణమైనా పేలుతుందని ప్రతిపక్ష నేత అన్నారు. మన ప్రధాని అమెరికా వత్తిడికి తలొగ్గారని, భారత దేశ ప్రజలు దీని గురించి ఆలోచించాలని, భారతీయ రైతులు ఆ డీల్ గురించి ఆలోచించాలని, మీ శ్రమ, రక్తం, చమటను మోదీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. కేవలం రైతులే కాదు.



### మున్సిపల్ ఎన్నికలు.. టికెట్ల కేటాయింపుపై మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అసంతృప్తి

**జగిత్యాల:**
మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్ల కేటాయింపుపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపాలిటీలో టికెట్ల కేటాయింపుపై ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే సంజయ్ వర్గానికి ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. ఆయన వర్గానికి 30, తన వర్గానికి 20 టికెట్లు ఇచ్చారన్నారు. ఈ చర్యతో తన మెడ కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు, నేతలు పెద్ద సంఖ్యలో జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకుంటున్నారు.

2లో

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



» అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం » ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్,ఫిబ్రవరి 3 :**
గత ప్రభుత్వం పదేళ్లలో పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ వచ్చిన తరవాత పేదలకు ఇందిరమ్మ ఇళ్లతో భరోసా కల్పించందని అన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్లు కట్టిస్తామని అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని ఆరేపల్లిలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందన్నారు. హుస్నాబాద్ పట్టణం అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ గెలిస్తేనూ పట్టణ అభివృద్ధి సాధ్యమన్నారు. బిఆర్ఎస్ బిజెపిల వ్లల ఒరిగేదేమీ లేదన్నారు. వారికి ఓటేసినా దండగేనని అన్నారు. ఈయన వెంట సహకార సంఘం మాజీ ఛైర్మన్ బొలిశెట్టి శివయ్య, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

» ఉచితాలను ప్రకటించడానికి కాదు
» కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి 3 :**
ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు.

2లో..



## కడియం శ్రీహరికి స్పీకర్ నోటీసులు

**హైదరాబాద్:**
ఎమ్మెల్యేల ఫిరాయింపు ఫిర్యాదుల వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ మంగళవారం నోటీసులు జారీ చేశారు. బుధవారం తమ ఎదుట విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు.
కడియం శ్రీహరి కారు పార్టీ మీద నెగ్గి కాంగ్రెస్‌లోకి ఫిరాయించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు.

2 లో



## దేశ గోప్యతను అడ్డుకోలేరు

- వాట్సాప్ ప్రైవసీ పాలసీపై విచారణ
- ఇక్కడి చట్టాలను గౌరవించకుంటే వెళ్లిపోండి
- మెటా సంస్థ తీరుపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 :**

## రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

» నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది » తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీకి చెల్లుచీటీ » ఎక్స్ వేదిగా కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,ఫిబ్రవరి 3 :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని అన్నారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి యువత ఛీకొడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీ అని చెప్పి... ఇప్పుడు ఐదేళ్ల హామీ అంటూ మాటమార్చారంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మాజీ మంత్రి కేటీఆర్ పోస్టు చేశారు.



2లో..

## అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయండి



**కరీంనగర్,ఫిబ్రవరి 3 :**
మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ శ్రేణులు కష్టపడి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.'నేను కేసీఆర్‌ని గజగజ వణికించా. నా తలకాయను కేసీఆర్.. ఆరు ముక్కలు చేస్తానని గతంలో అన్నారు. ఆయన సంగతి తేల్చేందుకు ఫామ్‌హౌస్‌కు వస్తానని చెప్పా. ఫామ్‌హౌస్‌లో ఉన్న కేసీఆర్‌ను బజార్‌కు లాక్కొచ్చా. కేసీఆర్ మెడలు వంచింది నేనే. నేను ఎవరికీ భయపడను. గడీల నుంచి కేసీఆర్‌ను నేనే బయటకు తీసుకువచ్చా' అని బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్ చేశారు.

# దేశ గోప్యతను అడ్డుకోలేరు

మొదటిపేజీ తరువాయి
ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసారు. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసారు. మా దేశ గోప్యతతో మీరు ఆడుకోలేరు. మా డేటాకు సంబంధించి ఒక్క అంకెను పంచుకోవడానికి కూడా మిమ్మల్ని అనుమతించము' అని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు. దేశ చట్టాలను పాటించకపోతే భారతదేశం విడిచి వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీకి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తాజాగా విచారించింది. వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను పంచుకోవడం దోపిడీ అని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దేశంలోని లక్షలాది మంది పేదలు, చదువురాని ప్రజలు ప్రైవసీ పాలసీని అర్థం చేసుకోగలరా అని మెటా ప్రతినిధులను చీఫ్ జస్టిస్ సూటిగా ప్రశ్నించారు .కొన్ని సందర్భాల్లో మెటా పాలసీలు అర్థం చేసుకోవడం తమకే ఇబ్బందిగా మారుతోందని, అలాంటప్పుడు గ్రామీణ భారత దేశ ప్రజలకు ఎలా అర్థం అవుతుందని ప్రశ్నించారు. కాగా, మెటా ఇంజినీరింగ్ బృందం ఇతరుల వాట్సాప్ మెసేజ్‌లను చదవగలదని వాట్సాప్ అంతర్జాతీయ వినియోగదారుల బృందం ఇటీవల అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరికలు మెటాను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే.. దానికి సంబంధించిన ప్రకటనలే ఫోన్‌లో కనిపించాయన్నారు. ఇక దేశంలోని లక్షలాదిమంది పేద, చదువురాని ప్రజలు ఈ విధానాలను ఎలా అర్థం చేసుకుంటారని ప్రశ్నించారు. 2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. యూజర్లు వాట్సప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ, దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై జోక్యం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది. ఈ పాలసీపై దాఖలైన పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది.

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి
ఇలాంటి వినూత్న వ్యవసాయ విధానాలను మరింత మంది రైతులు అనుసరించేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కంది కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేంద్రాల వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందని, మధ్యవర్తుల బెడద తగ్గిందని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతుల అవసరాల మేరకు అంశాలను ముందుగానే నిర్ణయించాలని అధికారులకు సూచించారు. నిర్ణయించిన అంశాలకు అనుగుణంగా రైతుల అనుభవాలు, విజయగాథలను క్షేత్రస్థాయిలో పొలాల నుంచే ప్రత్యక్షంగా ఇతర రైతులు చూసేలా ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతున్న తీరును, రైతులకు చేరువయ్యేలా అధికారులు, శాస్త్రవేత్తలు చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు. అదే సమయంలో రైతుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి, ఎక్కువ సంఖ్యలో రైతులు పాల్గొనేలా ముందస్తు ప్రచారం, సమన్వయం చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు రైతు నేస్తం వేదిక మరింత బలోపేతం కావాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పరీక్ష లో సమయంలో ఒత్తిడికి లోను కావద్దు

- ఇష్టంగా చదవండి..అర్థంచేసకుని రాయండి
- చదువు పేదరికాన్ని జయించే శక్తి ఇస్తుంది
- విద్యార్థులకు వసతులు కల్పనలో నిర్లక్ష్యం వద్దు
- బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్

పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఇష్టంగా చదవాలని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ శ్రీధర్ అన్నారు. బీసీ గురుకుల, హాస్టల్ విద్యార్థులకు 8వ తరగతి నుంచే ఇంగ్లీష్ లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని అధ్యాపకులకు సూచించారు. మంగళవారం నల్లగొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ హాస్టల్స్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ స్కూల్స్, గురుకుల విద్యాసంస్థల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల్లో వెనుకబడటానికి ప్రధాన కారణం ఇంగ్లీష్ భాషపై సరైన అవగాహన లేకపోవడమేనని పేర్కొన్నారు.విద్యార్థుల్లో చిన్న తరగతుల నుంచే రీడింగ్, రైటింగ్, స్పీకింగ్ స్కిల్స్‌ను పెంపొందించేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. 8 వ తరగతి నుంచే ఇంగ్లీష్‌పై పట్టు సాధిస్తే టెన్త్, ఇంటర్ దశలో పరీక్షల భయం తగ్గి మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారని తెలిపారు.

సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే గురుకుల విద్యా విధానం మెరుగైనదని ప్రిన్సిపల్ సెక్రటరీ స్పష్టం చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన వాతావరణం, నాణ్యమైన బోధన, వ్యక్తిగత శ్రద్ధ లభిస్తోందని అన్నారు.గురుకుల విద్యా సంస్థల్లో విద్యార్థుల అకడమిక్ ప్రగతితో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసం జరుగుతోందని, ఈ విధానాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. మహాత్మా జ్యోతిరావు పూలే సెక్రెటరీ బడుగు సైదులు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంగ్లీషు, మ్యాథ్స్ శిక్షణ, ప్రత్యేక తరగతులు నిర్వహించి భవిష్యత్తులో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో విజయం సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఆహార పదార్థాలు కల్తీ జరగకుండా సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు . పేరెంట్స్ మీటింగ్ తప్పక పెట్టాలని , సొంత బిల్డింగ్ ఉన్న హాస్టల్లో మౌలిక సదుపాయాలు కావలసిన రిపేరు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఏ సంజీవ, ఉమ్మడి జిల్లాల ఆర్ సి వో స్వప్న , సంబంధిత శాఖాధికారులు, హాస్టల్ ఆఫీసర్లు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## నేడు గుంటూరు పర్యటనకు జగన్

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం గుంటూరులో పర్యటించనున్నారు. అంబటి రాంబాబు కుటుంబాన్ని వైఎస్ జగన్ పరామర్శించ నున్నారు. టీడీపీ గూండాల దాడిలో ధ్వంసమైన ఇల్లు, ఆఫీసుని వైఎస్ జగన్ పరిశీలించనున్నారు.టీడీపీ గూండాలు అంబటి నివాసంపై దాడి చేసి.. ఆయన్ని, కుటుంబ సభ్యులను హత్య చేయాలని ప్రయత్నించిన సంగతి తెలిసిందే. అంబటి రాంబాబు కుటుంబాన్ని వైఎస్ జగన్ పరామర్శించి ఓదార్చనున్నారు. దాడి జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి.. కుటుంబ సభ్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకోనున్నారు.

## విఎస్ఆర్ కంపెనీకి విమానయానశాఖ షాక్

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) దర్యాప్తును ముమ్మరం చేసింది. వీఎస్ఆర్ వెంచర్స్‌పై స్పెషల్ ఆడిట్‌కు ఆదేశించింది. ఫిబ్రవరి 15వ తేదీలోగా ఆడిట్ పూర్తి చేసే అవకాశం కనిపిస్తోంది. ఆడిట్‌లో భాగంగా వీఎస్ఆర్ కంపెనీకి చెందిన బ్యాలెన్స్ షీట్స్, లాగ్ బుక్స్‌ను అధికారులు చెక్ చేయనున్నారు. ఈ చెకింగ్స్ ద్వారా ప్రమాదానికి గురైన విమానానికి సంబంధించిన మెయిన్‌టెన్స్ వివరాలు తెలుసుకో నున్నారు. ప్రోటోకాల్ ప్రకారం లాగ్ బుక్ ఫిల్ చేస్తున్నారా? లేదా గుర్తించనున్నారు. మరో వైపు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) కూడా ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తోంది.కాగా, అజిత్ పవార్ లియర్‌జెట్ 45చీఖీ విమానంలో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఈ లియర్‌జెట్ 45చీఖీ విమానం వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినది. విమానాలను అ÷–దదెకు ఇచ్చే అతి పెద్ద సంస్థలలో వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా ఒకటి. ప్రమాదం జరిగిన తర్వాత సంస్థ యజమాని వీకే సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. 'నా దగ్గర ఉన్న విమానాలు అన్నీ చాలా మంచి కండీషన్‌లో ఉన్నాయి.

# మణిపూర్ కొత్త సిఎంగా యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్

మణిపుర్‌లో రాష్ట్రపతి పాలనకు ఏడాది పూర్తికానున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కొత్త సీఎంగా భాజపా నేత యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం. మంగళవారం ఆయన భాజపా శాసనసభాపక్ష నేతగా ఎన్నికయ్యారు. బిజెపి అధిష్టానం అయనను ఎంపికచేసింది. అలాగే, మహిళా నేత నెమ్చా కిప్‌జెన్ ఉప ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. మణిపుర్ ప్రస్తుత శాసనసభ పదవీకాలం 2027 వరకు ఉంది. 2023 మే నుంచి జాతుల మధ్య ఘర్షణలతో మణిపుర్ అట్టుడికింది. 250 మందికిపైగా మృతి చెందగా.. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలోనే గతేడాది ఫిబ్రవరిలో సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేయడంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన విషయం తెలిసిందే. బీరెన్‌సింగ్ రాజీనామాతో ఏడాది కాలంగా సీఎం పోస్టు ఖాళీగా ఉండటంతో... తాజా పరిణామాల నేపథ్యంలో కొత్త సీఎంగా ఖేమ్‌చంద్ బాధ్యతలు చేపట్టనున్నట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.మణిపుర్ అసెంబ్లీలో మొత్తం 60 స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం 37 మంది భాజపా ఎమ్మెల్యేలు ఉన్నారు. నేషనల్ పీపుల్స్ పార్టీ నుంచి ఆరుగురు, కాంగ్రెస్, నాగా పీపుల్స్ ఫ్రంట్‌ల నుంచి ఐదుగురు చొప్పున, కుకీ పీపుల్స్ అలయన్స్ నుంచి ఇద్దరు, జేడీయూ నుంచి ఒకరు, ముగ్గురు స్వతంత్రులు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఒక స్థానం ఖాళీగా ఉంది.

## అమెరికాతో ట్రేడ్ డీల్‌తో ఉజ్వల భవిష్యత్

**– కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడి**

అమెరికాతో వాణిజ్య ఒప్పందం భారత ఉజ్వల భవిష్యత్తుకు ఒక శుభసూచకమని వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ ఒప్పందాన్ని ప్రధాని మోదీ కొలిక్కి తీసుకొచ్చారని, ఈ విషయంలో దేశమంతా ఆయనకు అభినందనలు చెబుతోందన్నారు. ఈ ఒప్పందంతో పేదలు, రైతులు, యువత, మత్స్యకారులకు అపారమైన అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. దేశ ప్రయోజనాల విషయంలో రాజీపడకుండా.. పోటీదారులతో పోలిస్తే భారత్ మెరుగైన ఒప్పందాన్ని సాధించిందన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై పార్లమెంటులో ప్రకటన చేద్దామని భావించాను. కానీ.. రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ గందరగోళ పరిస్థితులను సృష్టించింది. ఈ ఒప్పందంపై దేశాన్ని తప్పుదోవ పట్టించేందుకు ఆయన యత్నిస్తుండటం విచారకరం. దేశ ప్రగతితో ఆయనకు ఎలాంటి సంబంధం లేదు. ఈ ఒప్పందంలో మన దేశ వ్యవసాయ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల ప్రయోజనాలను ప్రధాని మోదీ పరిరక్షించారు. ట్రంప్‌తో ఉన్న సత్సంబంధాల కారణంగా రెండు దేశాల మధ్య మంచి ఒప్పందం కుదిరింది. ప్రతీకార సుంకాలను విధించింది అమెరికానే కాబట్టే.. సుంకాల తగ్గింపునకు సంబంధించిన ప్రకటన కూడా ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ (ఆనీనిజీటె ÷ుసబీపూ) నుంచే వచ్చింది. ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన తుది వివరాలను ఖరారు చేస్తున్నాం. త్వరలో సంయుక్త ప్రకటన విడుదల చేస్తామని వెల్లడించారు.

## ట్రాక్టర్ బోల్తా: నలుగురు కూలీల మృతి

జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంజరిగింది. ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదంలో నలుగురు వ్యవసాయ కూలీలు మృతి చెందారు. ఈ ఘటన జగిత్యాల జిల్లాలో మంగళవారం రాత్రి జరిగింది. వ్యవసాయ కూలీలు పసుపుకోతకు వెళ్లి తిరిగి వస్తుండగా.. మల్లాపూర్ మండలం ముగిలిపేట వద్దకు రాగానే ట్రాక్టర్ అదుపుతప్పి నీటి గుంతలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు కూలీలు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## భద్రకాళిని దర్శించుకున్న పవన్ సతీమణి

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఆలయానికి విచ్చేసిన అన్నా లెజినోవాకు.. ఆలయ ధర్మకర్త తొనుపునూరి వీరన్న స్వాగతం పలికారు. తొలుత ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్నపన మండపంలో ముఖ్యఅర్చకులు వెంకటనాగరాజ శర్మ, వేదపండితులు ప్రదీప్ కుమార్ శర్మ మహదాశీర్వచనం పలికి.. అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మరోమారు ఝలక్ ఇచ్చిన పసిడి ధరలు

**– తగ్గినట్లే తగ్గి పెరిగిన బంగారం, వెండి రేట్లు**

తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర 1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ.2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ.6 వేలు పెరగ్గా.. వెండి రూ.20 వేలకు పైగా పెరిగింది. కమొడిటీల ట్రేడింగ్ జరిగే ఎంసీఎక్స్‌లోనూ 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ.1.51 లక్షల వద్ద ట్రేడవుతుండగా.. కిలో వెండి రూ.2.60 లక్షల వద్ద కొనసాగుతోంది.

# కడియం శ్రీహరికి స్పీకర్ నోటీసులు

మొదటిపేజీ తరువాయి
ఈ నేపథ్యంలో నేడు ఉదయం 11గం. జరగబోయే విచారణకు రావాల్సిందిగా వివేకాకు కూడా నోటీసులు జారీ అయ్యాయి. కడియం, వివేకా వాదనలను స్పీకర్ విననున్నారు. మొత్తం పది మంది ఎమ్మెల్యేల ఫిరాయింపు పిటిషన్లు తన ముందుకు రాగా.. ఇప్పటికే ఏడుగురికి స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. వాళ్లెవరూ పార్టీ మారలేదని.. బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నట్లు తీర్పు ఇచ్చారు. దానం నాగేందర్ పిటిషన్ ఇంకా విచారణ దశలోనే ఉంది. ఇకప్పుడు కడియం శ్రీహరి పిటిషన్ విచారణ జరగబోతోంది. మరో ఎమ్మెల్యే సంజయ్ వ్యవహారంపై స్పీకర్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

# మన సహనమే విజయానికి బాట

మొదటిపేజీ తరువాయి
ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకుని వచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు. వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటు న్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. అంతకుముందు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. పార్లమెంట్ కార్యకలాపాలకు ముందు ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సన్మానించారు. భారత్‌తో ట్రేడ్ డీల్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యంలో.. ఒప్పందం కోసం ప్రధాని చేసిన కృషికి గాను ఈ సన్మానం చేశారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష, అధికారపక్ష సభ్యుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కీలక భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులోభాగంగా ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశం చేసారు.

## సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

మొదటిపేజీ తరువాయి
ఆ పథకానికి బడ్జెట్ లో 9శాతం అధిక నిధులు కేటాయించారని చెప్పారు. వస్త్ర ఉత్పత్తి పరిశ్రమలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రతి జిల్లాకూ బాలికల వసతి గృహం రాబోతున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30లక్షల ఇళ్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందన్నారు. మేడారం జాతరకు కేంద్రం 3.70 కోట్లు కేటాయించిందన్నారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చుకుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

మొదటిపేజీ తరువాయి
మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు. 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయమని హెచ్చరించారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అడ్డదారిలో రేవంత్ గద్దె ఎక్కారన్నారు. ఇప్పుడు అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి సీఎం ఫోటోలకు ఫోజు కొట్టారన్నారు. ఆ తర్వాత మొత్తానికే చేతులెత్తేయడంతో తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని మాజీ మంత్రి విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును తెలంగాణ సమాజం నిత్యం గమనిస్తోందని మాజీ మంత్రి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు సీఎం ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని విమర్శించారు. సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని వ్యాఖ్యలు చేశారు.

## ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

మొదటిపేజీ తరువాయి
యావత్ దేశాన్ని అమ్మేశారని, అందుకే తనను సభలో మాట్లాడనివ్వడం లేదని రాహుల్ అన్నారునాలుగు నెలలుగా నిలిచిపోయిన భారత్–అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంత అకస్మాత్తుగా సంతకాలు జరగడంపై రాహుల్ గాంధీ పలు ప్రశ్నలు గుప్పించారు. ఈ డీల్ వివరాలు కేంద్రం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ట్రంప్ ఒత్తిడితోనే మోదీ ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారని, దేశాన్ని అమ్మకానికి పెట్టారని, తమ ఇమేజ్ ఎక్కడ దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ వణుకుతున్నారు. భారత్–అమెరికా ట్రేడ్ డీల్ నాలుగు నెలలుగా నిలిచిపోయింది. దానిపై సోమవారం రాత్రి నరేంద్ర మోదీ సంతకం చేశారు. ఆయనపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. నరేంద్ర మోదీ ఇమేజ్ దెబ్బతినవచ్చు. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నేతను మాట్లాడనీయక పోవడం ఇదే మొదటిసారి. ట్రేడ్ డీల్ విషయంలో రాజీపడ్డారు. దేశాన్ని అమ్మేశారు. ఇంతవరకూ మలచుకుంటూ వస్తున్న తన ఇమేజ్ ఇప్పుడు దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారు' అని రాహుల్ విమర్శించారు. మోదీ భయపడడానికి కారణాలను రాహుల్ వివరిస్తూ.. 'అదానీపై అమెరికాలో కేసు ఉంది. నిజానికి ఇది మోదీపై కేసు. ఎప్‌స్టీన్ ÷ల్స్‌లో చాలా విషయాలున్నాయి. దానిని అమెరికా ఇప్పటికీ విడుదల చేయలేదు. ఆ ఒత్తిడి కూడా ఉంది. ఒత్తిడికి కారణమవుతున్న రెండు పాయింట్లు ఇవే. దేశం దీనిని అర్థం చేసుకోవాలి' అని అన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం ఫిబ్రవరి 4, 2026

# దుండిగల్ లో మహిళ దారుణ హత్య

▪ పారిపోయిన దుండగులు







**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

దుండిగల్ పరిధిలో మహిళ దారుణ హత్యకు గురైంది. సుశీలమ్మ అనే మహిళను గుర్తుతెలియని దుండగులు హత్య చేసి పరారయ్యారు. ఇంట్లోని సోఫాపై రక్తపు మడుగులో ఆమె మృతదేహం కనిపించగా, తలపై బలమైన గాయం ఉండటంతో హత్యగా పోలీసులు ధృవీకరించారు. ఘటనకు సంబంధించి అనుమానితుల సీసీ ఫుటేజ్ వెలుగులోకి వచ్చింది. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌లతో కీలక ఆధారాలు సేకరించారు. ఇది దొంగల పనా? లేక తెలిసినవారే డబ్బు, నగల కోసం హత్య చేశారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# బీఫాం చించేసిన జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు

▪ కంటతడి పెట్టిన మహిళ



**గాజంగి మహేశ్వర్, కరపత్రం మెట్టుపల్లి**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు పార్టీకి రాజీనామా చేశారు. టికెట్ కేటాయింపు సరిగ్గా లేదని, బీఫాం పొందిన రమేశ్ అనే అభ్యర్థి కూడా రాజీనామా చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలతో డీసీసీ అధ్యక్షుడు బీఫాం చింపేయగా, మహిళా అధ్యక్షురాలు కంటతడి పెట్టారు. పార్టీలో అంతర్గత విభేదాలు తీవ్రమవుతున్నాయని తెలుస్తోంది.

# మెట్‌పల్లిలో ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం



**గాజంగి మహేశ్వర్, కరపత్రం మెట్టుపల్లి**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో మంగళవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 31వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిత్య హోమం, బలిహరణం, స్వామివారి ఎదుర్కోలు కార్యక్రమాలు జరిగాయి. అనంతరం స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓడి బియ్యం, తీర్థ ప్రసాదం, అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పర్మినర్సయ్య, గంగపుత్ర సంఘ అధ్యక్షులు ఆర్మూర్ నరేందర్ పాల్గొన్నారు.

# భారత్ రష్యా వ్యూహాత్మక భాగస్వామి చమురు దిగుమతులపై చర్చ జరగలేదు

- చమురు కొనుగోలు నిలిపివేస్తారన్నది అవాస్తవం
- డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన రష్యా

అమెరికాతో భారత వాణిజ్య ఒప్పందం వేళ రష్యా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ స్పందించింది. రష్యా నుంచి చమురు దిగుమతులు నిలిపివేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారన్న ట్రంప్ మాటల్లో వాస్తవం లేదని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ పరోక్షంగా వెల్లడించారు. ఈ అంశంపై న్యూఢిల్లీ నుంచి తమకు ఎలాంటి సమాచారం రాలేదని, ఇప్పటివరకు దీనిపై ఎలాంటి చర్చలు జరగలేదని ఆయన స్పష్టం చేశారు. భారత్ తమకు అత్యంత కీలకమైన వ్యూహాత్మక భాగస్వామి అని, రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు బలంగా ఉన్నాయని పెస్కోవ్ పేర్కొన్నారు. పశ్చిమ దేశాల నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్నప్పటికీ, భారత్ ఎప్పుడూ తన దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుందని, స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరిస్తుందని రష్యా విశ్వాసం వ్యక్తం చేసింది.ఇటీవల మోదీతో జరిపిన ఫోన్ సంభాషణ గురించి ట్రంప్ ప్రస్తావిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలును పూర్తిగా నిలిపివేస్తామని మోదీ తనకు మాటిచ్చారని ట్రంప్ ప్రకటించారు. తాము జరిపిన చర్చలు సఫలమయ్యాయని, ఇది అమెరికా సాధించిన గొప్ప విజయమని ఆయన అభివర్ణించారు. అయితే ట్రంప్ ప్రకటన వెలువడిన కొద్ది గంటల్లోనే రష్యా నుంచి ఈ వివరణ రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత ప్రభుత్వం మాత్రం ట్రంప్ వ్యాఖ్యలపై ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది. భారత్ వంటి దేశాలపై అమెరికా తన ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తోందని పెస్కోవ్ ఆరోపించారు. వాషింగ్టన్ నుంచి బెదిరింపులు, ఒత్తిళ్లు వస్తున్నా న్యూఢిల్లీ వాటిని సమర్థంగా ఎదుర్కొంటోందని ప్రశంసించారు. ఇంధన భద్రత విషయంలో భారత్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆ దేశ ప్రజల అవసరాలకు అనుగుణంగానే ఉంటాయని రష్యా బలంగా నమ్ముతోంది. ఇరు దేశాల మధ్య ఇంధన సహకారం కొనసాగుతుందని, ఎలాంటి మార్పులు ఉంటే దౌత్య మార్గాల్లో సమాచారం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించడంతో, భారత్ తక్కువ ధరకు రష్యా ముడి చమురును భారీగా దిగుమతి చేసుకుంటోంది. ప్రస్తుతం భారత్ చమురు అవసరాల్లో దాదాపు 40 శాతం రష్యా నుంచే తీరుతున్నాయి. ఈ వాణిజ్యం వల్ల భారత ఆర్థిక వ్యవస్థకు మేలు జరగడంతో పాటు, రష్యాకు కూడా ఆదాయం లభిస్తోంది. ఈ నేపథ్యంలో చమురు కొనుగోళ్లు ఆపేయడం అంత సులభం కాదని, ఇది కేవలం ట్రంప్ రాజకీయ విన్యాసాల్లో భాగం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నాగుర్ల వెంకన్న ను సన్మానించిన ఆరె సంక్షేమ సంఘం నాయకులు

**కరపత్రం ప్రతినిధి హనుమకొండ:**

రైతు ఋణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా హన్మకొండ ఆరె సంక్షేమ సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగుర్ల వెంకన్న ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... నాగుర్ల వెంకన్న పదవుల కోసం కాదు, ప్రజల కోసం పని చేసే నాయకుడన్నారు. రైతులు, వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపే నాయకత్వం ఆయనదని ప్రశంసించారు. వరంగల్ జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగిన ఆయన ప్రయాణం కష్టపడితే నాయకత్వం దక్కుతుందనే సందేశాన్ని యువతకు ఇస్తోందని తెలిపారు. వ్యాపారస్తుల భద్రతే వెంకన్న అజెండా అన్నారు. రైతుల ప్రయోజనాలను



ముందుంచి పనిచేసే నాగుర్ల వెంకన్న నాయకత్వంలో, నాణ్యమైన విత్తనాలు ఎరువులు, పురుగుమందులు రైతులకు అందించి, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతు ఋణ విమోచన కమిషన్ చైర్మన్‌గా ఉన్న సమయంలో రైతుల బాధలను అర్థం చేసుకొని తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపును తెచ్చాయన్నారు. ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షుడిగా ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ వ్యాపార వర్గాలకు మరింత బలమైన గొంతుగా నిలుస్తారని వెంకన్న నాయకత్వం రాష్ట్రానికే ఆదర్శం కావాలి అన్నారు. పదవికంటే సేవ గొప్పది అలాగే, ఆరె సమాజ ఐక్యతకు, సామాజిక న్యాయ సాధనకు నాగుర్ల వెంకన్న నాయకత్వం మరింత దోహదపడుతుందన్నారు. ఆయన నాయకత్వంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం అవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొల్లూరి కండేరావు, పేర్వాల లింగమూర్తి, వాడికారి బాబురావు, నాగుర్ల సంతోష్, గురుజాల నిరంజన్ రావు, లోనే దీపక్ జి, హింగే భాస్కర్, వరికెల కిషన్ రావు, కరాబు రాజేశ్వర్ రావు, రంపీస మనోహర్, సిరిసె చందర్ రావు, అదరసాండే చందర్ రావు, తుమ్మనపల్లి రామేశ్వర రావు, వాడికారి లక్ష్మణ్ రావు, కుడ్ల సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో నీటి సమస్యకు మల్లారెడ్డి కారణం .. కాంగ్రెస్

▪ నిధులు మంజూరు చేయకుండా రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ .. బిఆర్ఎస్

**కరుణాకర్ మల్లి గారి, కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్ నియోజకవర్గం లో కొనసాగుతున్న తాగునీటి సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి వెంటనే రాజీనామా చేయాలని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు.

నిజంగా ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే, పదవులు-ప్రభావం ఉపయోగించి లేదా సొంత నిధులు ఖర్చు చేసి అయినా ప్రజలకు నీరు అందించాల్సిన బాధ్యత మల్లారెడ్డిపై ఉందన్నారు. కానీ ప్రజల దాహాన్ని పట్టించుకోకుండా రాజకీయ స్వార్థమే ప్రధానంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం మేడ్చల్ పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుధీర్ రెడ్డి మాట్లాడారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలోని మూడు







మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎల్లంపేట్ మున్సిపల్‌లో 24 వార్డులకు గాను 18 వార్డులు కాంగ్రెస్ గెలుచుకుంటుందని స్పష్టం చేశారు.

▪ కాంగ్రెస్ నిధులు మంజూరు చేసి మాట్లాడాలి

మేడ్చల్ నియోజకవర్గంలో నీటి సమస్యకు ప్రధాన కారణం పైప్ లైన్. ఇట్టి పైపులైను కొరకు నిధులు మంజూరు చేయవలసిందిగా మేడ్చల్ ఎమ్మెల్యే శ్రీ మల్లారెడ్డి గారు మరియు ప్రజలు ప్రభుత్వానికి ఎన్ని విన్నపాలు సమర్పించిన చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లే ఉందని బిఆర్ఎస్ నాయకులు సద్ది సురేష్ రెడ్డి, భాస్కర్ యాదవ్ లు ఒక సంయుక్త ప్రకటనలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనపట్ల, అభివృద్ధి ఉదాసీనత పట్ల నిరసన వ్యక్తం చేసారు.

అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, ఎన్నికల్లో గెలవడానికి ఎడాపెడా ఆరు హామీలు ఇచ్చిందని, కానీ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ తన వాగ్దానాలను మరిచిపోయిందని విమర్శించారు.

తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ నిజస్వరూపాన్ని అర్థం చేసుకున్నారని స్థానిక సంస్థలతోపాటు రాబోయే అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ ను భూస్థాపితం చేస్తారని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ విమర్శలను తిప్పి కొట్టారు.

# డిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఈ నెల 23న ఓసిల జాతీయ మహాధర్నా

- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేసిన పోలాడి రామారావు

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్:**

ఓసి జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఈనెల 23 న నిర్వహించే జాతీయ స్థాయి ఓసి ల మహా ధర్నాకు హాజరుకావాలని కోరుతూ హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ల కు మంగళ వారం హుజురాబాద్ లో ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో నాయకుల తో కలిసి ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలాడి రామారావు మాట్లాడుతూ ఓసి ల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈనెల 23 న డిల్లీలో జాతీయ స్థాయి ఓసి ల



మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాధర్నాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నిరుపేద ఓసి లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత రాజకీయాల్లో జనరల్ స్థానాల్లో సైతం ఓసి లు తట్టుకోలేనిపరిస్థితి నెలకొన్న విషయాన్ని పాడి కౌశిక్, బండ శ్రీనివాస్ ల దృష్టికి తెచ్చారు. జనరల్ స్థానాల్లో కూడా ఓసి లకు రాజకీయ పార్టీలు అవకాశం ఇవ్వక పోవడం వల్ల రాజకీయంగానూ వెనుకబడి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారికి కేంద్రం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పిస్తే ఓటు బ్యాంక్ రాజకీయాలతో వాటి పైన దుష్ప్రచారం చేయడం తగదన్నారు. తాము ఎవరికీ వ్యతిరేకం కాదని అన్ని వర్గాల పేదలకు ఆర్థిక స్థితి గతుల ఆధారంగా సమన్యాయం జరగాలన్నదే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. అట్టడుగున ఉన్న ప్రతి పేదవాడికి న్యాయం జరగడానికి ప్రస్తుతం అమలవుతున్న రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేయాలని ఇందుకు రాజ్యాంగ సవరణ చేయటానికి ప్రత్యేక చట్టం తీసుకు రావాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామారావు వెంట వణ్యాల భూపతి రెడ్డి, ఎడవెల్లి కొండాల్ రెడ్డి, పోల్సాని రామారావు గందే శ్రీనివాస్, కసిరెడ్డి నర్సింహారెడ్డి,మల్లారెడ్డి, చందుపట్ల నరసింహ రెడ్డి, కంకణాల జనార్ధన్ రెడ్డి, గౌతం శర్మ తదితరుల తో పాటు హుజురాబాద్ నియోజక వర్గ ఓసి జేఏసీ వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన హైదరాబాద్ షామియా చాకో స్పోకెన్ ఇంగ్లీష్ ఫ్యాకల్టీ

- విద్యార్థులు పదవ తరగతి పూర్తి అయిన తర్వాత మంచి కెరీర్ పెంచుకోవాలి అని తెలిపిన
- పాఠశాల ప్రధానం ప్రధానోపాధ్యాయులు సాంబయ్య

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట , ఫిబ్రవరి 3**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి,పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని షామియా చాకో స్పోకెన్ ఇంగ్లీష్ ఫ్యాకల్టీ హైదరాబాద్ వారు నిర్వహించారు.10వ తరగతి తర్వాత సరైన కెరీర్‌ను ఎంచుకోవడం అనేది మీ జీవితంలో అత్యంత కీలకమైన నిర్ణయం. 2026లో మారుతున్న టెక్నాలజీ అవకాశాలను బట్టి, మీరు కేవలం ఇతరులను చూసి కాకుండా మీ ఆసక్తిని బట్టి నిర్ణయం తీసుకోవాలి.

- పది తర్వాత అందుబాటులో ఉన్న



ప్రధాన మార్గాలు గురించి తెలియజేశారు.

- ఇంటర్మీడియట్ దీనిని
- చాలా మంది విద్యార్థులు ఎంచుకునే సాధారణ మార్గం ఇది. ఇందులో ప్రధానంగా
- సైన్స్ స్ట్రీమ్,ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, డిఫెన్స్ లేదా డేటా సైన్స్ వైపు వెళ్లాలనుకునే వారికి ఉత్తమం.బైపిసిడాక్టర్, ఫార్మసీ, అగ్రికల్చర్, లేదా బయోటెక్నాలజీ లక్ష్యంగా ఉన్నవారికి.కామర్స్ స్ట్రీమ్,
- బిజినెస్, అకౌంట్స్, ఫైనాన్స్ మీద ఆసక్తి ఉంటే ఇది సరైనది. , సి ఏ సి ఎస్ లేదా ఎంబీఏచేయాలనుకునే వారికి ఇది పునాది. సివిల్ సర్వీసెస్, లా, జర్నలిజం, సైకాలజీ లేదా డిజైనింగ్ రంగాల్లో ఆసక్తి ఉన్నవారికి ఇది చాలా మంచిది.పాలిటెక్నిక్ డిప్లొమా, టెక్నికల్ రంగంలో త్వరగా స్థిరపడాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.ఇది పూర్తి చేసిన ఐటిఐ వారికి త్వరగాఉపాధిపొందాలనుకునే విద్యార్థులకు ఇది ఒక వరం.ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ప్లంబర్, డీజిల్ మెకానిక్ వంటి వృత్తి విద్యా కోర్సులు ఉంటాయి.రైల్వేలుప్రభుత్వ రంగ సంస్థల్లో టెక్నీశీషియన్ ఉద్యోగాలకు ఇవి చాలా ఉపయోగపడతాయి.

వొకేషనల్ కోర్సులు,

నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి ప్రత్యేక రంగాల్లో తక్షణ శిక్షణ కోసం వీటిని ఎంచుకోవచ్చు. సరైన కెరీర్‌ను ఎలా ఎంచుకోవాలి మీ ఆసక్తిని గుర్తించండి: మీకు లెక్కలు ఇష్టమాసైన్స్ ప్రయోగాలు ఇష్టమా లేక సమాజం వ్యాపారం గురించి తెలుసుకోవడం ఇష్టమా అని ఆలోచించండి.

బలాలు బలహీనతలు: ఒక సబ్జెక్టులో మార్కులు తక్కువ వస్తున్నాయంటే, కేవలం ట్రెండ్ కోసం ఆ స్ట్రీమ్ తీసుకోకండి.భవిష్యత్తు అవకాశాలు: 2026 నాటికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ మార్కెటింగ్ డేటా అనలిటిక్స్ వంటి రంగాలకు డిమాండ్ పెరుగుతోంది. కాబట్టి నీకు తోచిన రంగాల్లో పదవ తరగతి తరువాత చేరి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పూర్తి అయిన తర్వాత మంచి కెరీర్ ఎంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి, నరసింహారెడ్డి, చార్లెస్, అమూల్య, సునీత,పద్మజ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రమతో చదవండి .. నగదు పొందండి..

- ప్రభుత్వ విద్యార్థులకు ఏసీపీ మడత రమేష్ పిలుపు



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 03:**
శ్రమతో చదివి నగదు పొందాలని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గోదావరిఖని ఏసిపి మడత రమేష్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన మిషన్ 10వ తరగతి అను పోస్టర్‌ను గోదావరిఖని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ మల్లెత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏసీపీ మడత రమేష్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన "మిషన్ 10వ తరగతి" కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని,ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ. 2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ. 5 లక్షలు,రెండవ స్థానానికి రూ. 3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్‌కు రూ. 2 లక్షలు,119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ. 1 లక్ష చొప్పున,అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ. 10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయ నున్నట్లు సంస్థ యజమాన్యం తెలిపింది. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఓలు కొట్టే భూమయ్య, అమ్ముల రమేష్, ఎస్ఓలు గుమ్మడి శ్రీనివాస్, జబ్బార్ ఖాన్, సిబ్బంది అప్పల సాగర్, కుత్యం సతీష్, సాధనాల మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకుడు చింత శ్రీనివాస్



**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్:**
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తుంది. తాజాగా హుజురాబాద్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు,మాజీ కౌన్సిలర్ చింత శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ హుజురాబాద్ లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణలేదని,ఎమ్మెల్యే అనాలోచిత నిర్ణయాలకు విసుగు చెందామని,ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అభివృద్ధికోసం నిధులు కేటాయించిందని,తద్వారా మున్సిపల్ ల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

- భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంతో పాటు అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 14 15 16 తేదీల్లో జరగనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయంతో పాటు, భీమేశ్వర ఆలయానికి వచ్చే భక్తులు, వృద్ధులు, దివ్యాంగులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీల్‌చైర్ సదుపాయంతో నూతనంగా ఏర్పాటు చేసే ర్యాంపును పరిశీలించారు. అలాగే లడ్డూ కౌంటర్, పార్కింగ్ ప్రాంతాలు, క్యూ లైన్లు, చలువ పందిళ్లు, టెంట్లు, వీఐపీ రోడ్డు, టాయిలెట్స్, శివార్చన వేదిక, నూతనంగా ఏర్పాటు చేయనున్న క్యూ లైన్లు, పార్వతీపురం ధర్మశాల రోడ్డుతోపాటు ఆలయ పరిసరాల్లోని వివిధ ప్రాంతాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. భీమేశ్వర స్వామి వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రోటోకాల్ కార్యాలయంలో 1000 రూపాయల వేద ఆశీర్వచనం,500 రూపాయలు స్పెషల్ కోడె, 300 రూపాయలు స్పెషల్ దర్శనం టికెట్స్ అందుబాటులో ఉన్నట్లు అధికారుల ద్వారా తెలుసుకున్నారు.

**భీమేశ్వర ఆలయంలో అదనపు కలెక్టర్ పూజలు**

శ్రీ భీమేశ్వర స్వామివారిని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించగా, ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీఈలు శాంతయ్య, వరప్రసాద్, ఆలయ డీఈలు మధు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓలు జయకుమారి, శ్రావణ్ కుమార్, బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో 28వ వార్డులో జనసేన అభ్యర్థిగా మద్దర్ల కుమారస్వామి నామినేషన్

- మూడు దశాబ్దాలుగా ప్రజలకు సేవలు
- సమస్యల పరిష్కారంతో ప్రజల్లో గుర్తింపు
- అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల బరిలో కుమారస్వామి

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, ఫిబ్రవరి02 :**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 28వ వార్డులో జనసేన పార్టీ తరఫున మద్దర్ల కుమారస్వామి నామినేషన్ దాఖలు చేశారు. గత 30 ఏళ్లుగా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వార్డు ప్రజలు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించిన నాయకుడిగా ఆయనకు మంచి పేరు ఉంది. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలతో పాటు, పేదలు, మధ్యతరగతి ప్రజలకు సంబంధించిన అనేక వ్యక్తిగత సమస్యల పరిష్కారంలో కుమారస్వామి చురుకుగా వ్యవహరించినట్లు స్థానికులు మన్ననలు పొందారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం పని చేసిన వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. బీ-ఫారం సమర్పించిన అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ, "గత మూడు దశాబ్దాలుగా ప్రజల మధ్యే ఉండి వారి కష్టసుఖాల్లో భాగస్వామిని. ఎన్నికల్లో గెలిస్తే 28వ వార్డు అభివృద్ధే ఏకైక లక్ష్యంగా పనిచేస్తాను" అని స్పష్టం చేశారు. జనసేన పార్టీ విధానాలకు అనుగుణంగా పారదర్శక పాలన, ప్రజా సమస్యలపై తక్షణ స్పందనతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కుమారస్వామికి మద్దతు ప్రకటించారు.



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాజ్ఞల కొనసాగింపు

- అనుమతి లేని డ్రోన్‌లు, డీజే సౌండ్స్‌పై కఠిన చర్యలు
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 03:**
సాధారణ పౌరులు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మద్యం మత్తులో వీధులు, రోడ్లపై అసభ్య పదజాలంతో మాట్లాడడం వల్ల అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని,ఈ పరిస్థితులకు కళ్లెం వేసి ప్రజల భద్రతను పరిరక్షించేందుకు నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు. అలాగే రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నివారించేందుకు భారీ శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు ఫిబ్రవరి 1 నుండి మార్చి 1వ తేదీ వరకు అమలులో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# క్యాట్ సెకండ్ లెవెల్ లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ




**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
క్యాట్ సెకండ్ లెవెల్ ఫలితాల్లో వేములవాడ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటారు. గత నెల ఫలితాల్లో అర్హత సాధించిన విద్యార్థులు సెకండ్ లెవెల్ లో ప్రతిభను చాటుకోవడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు కాంపిటీషన్ ఎగ్జామ్స్ కండక్ట్ చేసినందుకు శ్రీ చైతన్య విద్యా సంస్థలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ముద్రకోల రాజు, అకాడమీకు కోఆర్డినేటర్స్ ప్రవీణ్, మమత,డీన్ అంజయ్య , సి బ్యాచ్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, ప్రైమరీ ఇంచార్జ్ రజిత, ప్రవళిక, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ యషస్విని, హరీష, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆకునూరి సుధీర్, పిఈటిలు సుధాకర్, మారుతి, కవిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ లో బ్లడ్ స్లాట్ వ్యాధితో కొత్తూరి సువర్ణ.

- హుజురాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత.
- బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్.



**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 03,**
హుజురాబాద్ మండలంలోని కనకలగిద్ద గ్రామానికి చెందిన బ్రెయిన్ లో బ్లెడ్ స్లాట్ వ్యాధి తో తీవ్ర అనారోగ్యానికి గురి అయిన కొత్తూరి సువర్ణ-జీవన్ కుమార్ కు హుజురాబాద్ బీసీ జేఏసీ, గౌరిశెట్టి మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు వారి స్వగృహానికి వెళ్లి ఆర్థిక సహాయము అందించడం జరిగినది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ.. పేద కుటుంబానికి చెందిన కొత్తూరు జీవన్ కుమార్ లక్షల రూపాయలు అప్పుగా తెచ్చి గత సంవత్సరము హైదరాబాద్ లోని కేర్ హాస్పిటల్లో మెరుగైన శస్త్ర చికిత్స చేయించినప్పటికీ తన భార్య కొత్తూరి సువర్ణ పూర్తిగా కోలుకోలేదని ఆవేదన వ్యక్తం చేయడం చాలా బాధగా ఉందన్నారు. ఈ విషయం తెలుసుకున్న తాము వారి కుటుంబాన్ని సందర్శించి మా వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించినప్పటికీఅనారోగ్యంతో బాధపడుతూ, లేవలేని స్థితిలో ఉన్నటువంటి కొత్తూరి సువర్ణ కుటుంబాన్ని ఆదుకోవ డానికి దాతలు, సంఘ సేవకులు సహృదయంతో ముందుకు రావాలని కోరుతూ 9492300284 సెల్ నెంబర్ కు విరాళాలు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచుల ఫోరం హుజురాబాద్ మండలం అధ్యక్షులు వన్నాల శివాజీ, గౌరిశెట్టి మధురమ్మ ట్రస్ట్ నిర్వాహకులు గౌరిశెట్టి జగదీశ్వర్, బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శిఇప్పకాయల సాగర్, తాళ్లపల్లి అమరేందర్, పల్లె సతీష్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మున్సిపల్ రిజర్వేషన్లలో అంతా అయోమయం

-కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ బెడద -బుజ్జగింపుల్లో పార్టీ శ్రేణులు

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి కావడంతో సంగారెడ్డి జిల్లా అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో రాజకీయ దుమారం మొదలయ్యింది. పోటీలో ఉన్న నాయకులు కొన్ని వార్డులలో ప్రచార పోరుకు సిద్ధమయ్యారు. మరికొన్ని వార్డులలో పోటీలో ఉండాలని ఆశించిన వారికి ఆయా రాజకీయ పార్టీల బీఫాంలో అందకపోవడంతో ఆందోళనకరంగా మారడమే కాకుండా వాగ్వాదాలకు దిగే అవకాశాలు మెండుగా కనిపిస్తుండడంతో అధికార కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ బెడద ఉండడంతో ఆ పార్టీ శ్రేణులు తర్జనభర్జన పడుతున్నారు. పార్టీ బీఫాంలు లభించని అసంతృప్తిగా ఉన్న వారిని బుజ్జగింపు పనిలో పడ్డారు. అలాగే బిఆర్ఎస్, బిజెపి పార్టీలలో అంతగా రెబల్స్ ఆరాటం కనిపించడం లేదు. ఏది ఏమైనాప్పటికీ ఎలా జరుగుతాయో వేచి చూడాల్సిందే.

# తేజస్ డిఫెన్స్ లో విద్యార్థులకు ఉద్యోగుల ప్రభంజనం




**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 3**
కరీంనగర్ పట్టణంలో రేకుర్తి లో ఉన్న తేజస్ డిఫెన్స్ నుండి 30 మంది విద్యార్థులకు డిఫెన్స్ రంగంలో ఉద్యోగాలు సాధించారు. 15 మంది విద్యార్థులు ఇండియన్ నావి లో, సీనియర్ సెకండరీ రిక్రూట్స్ ఎస్ ఎస్ ఆర్ ఆర్ ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగింది. ఫిబ్రవరి నెల ట్రైనింగ్ సెంటర్ లో రిపోర్ట్ చేయాల్సి ఉంది. 15 మంది విద్యార్థులు ఎస్ఎస్సి జీడి సిఐఎస్ఎఫ్ బిఎస్ఎఫ్ సి ఆర్ పి ఎఫ్ అస్సాం రిఫల్స్ ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగింది. తేజస్ నుండి విద్యార్థులు ప్రతిభకనబర్చి ఉద్యోగాలు సాదిస్తునందుకు సంతోషంగా ఉంది అని తేజస్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సతీష్ రావు తెలిపారు. విద్యాసంవత్సరం నుండి మహిళలకి కూడా డిఫెన్స్ కోచింగ్ ప్రారంభిస్తున్నామనీ ఐఐటి , నీట్, జేఈఈ విద్యార్థులు ర్యాంకులు సాదించాలని ఎల్విటి ప్రోగ్రామ్ను ప్రారంబించడం జరిగిందనీ , హైదరాబాద్ లోని శ్రీ చైతన్య ఇన్ఫో నెట్ లెర్నింగ్ తో భాగస్వామ్యం కుదుర్చుకున్నాము అని చైర్మన్ తెలిపారు.